

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 06: నిర్మల్ నియోజక వర్గంలోని నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, దిలావర్ పూర్, నర్సాపూర్, లక్ష్మణ్ చందా, మామడ, సొన్ మండలాలకు చెందిన 102 మంది లబ్దిదారులకు రూ. 25,86,000/- ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా పట్టణ బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 06: సోన్ మండల్ కేంద్రంతో మండలంలోని మాదాపూర్ సాకేరా కడ్తాల్ బొప్పారం న్యూ వెల్మల్ గాంధీనగర్ పాక్ పట్ల గ్రామాల్లో బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. దేశ రక్షణే పరమ ధ్యేయంగా స్థాపితమై, ప్రజా సంక్షేమం దేశ నిర్మాణం కోసం నిరంతరం అంకితభావంతో సేవలందిస్తున్న, కోట్లాది కార్యకర్తల అఖండ సంఘీభావంతో ప్రపంచంలోని అతి పెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను సోన్ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి ఆవిష్కరించారు.లి ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికెల గంగన్న, జిల్లా పార్టీ కార్యదర్శి న్యూ వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ముతుకుపల్లి నరేష్, మండల ప్రధాన కార్యదర్శ మామిడాల సంతోష్, నాయకులు దాసరి రాజేశ్వర్, గడ్డం నర్సయ్య, దాసరి శ్రీనివాస్, అమృత్, దేవన్న, వెంకట్ నర్సయ్య,అన్వేష్, పోశెట్టి,పత్తి రాజు, శ్రీనివాస్ ప్రశాంత్, గోపి, పోతన్న, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి


నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 06: సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో గుర్తుతెలియని వాహనం ఢీకొని వృద్ధురాలు మృతి చెందింది. గ్రామానికి చెందిన గుర్రం బుచ్చవ్వ (75) అనే వృద్ధురాలు ఆదివారం రాత్రి నిర్మల్ నుంచి ఇంటికి వస్తున్న క్రమంలో జాతీయ రహదారి రోడ్డు దాటుతోంది. అదే సమయంలో ఆర్మూర్ వైపు నుండి ఆదిలాబాద్ వెళ్తున్న గుర్తు తెలియని వాహనం బుచ్చవ్వను వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. రహదారిపై లైట్లు లేకపోవడంతో ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు తరచూ ప్రమాదాలు జరుగుతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే ఏప్రిల్ 06: నిర్మల్ జిల్లా బాసర అభివృద్ధి పనులప్రారంభోత్సవం. శంకుస్థాపన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం బాసరలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఎలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి కి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చం అందజేశారు. ఈ పర్యటన అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సాధించాలని ప్రభుత్వం కృషి చేస్తుందని సాధించని ఆమె కోరారు.

## పిట్లంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



వాయిస్ టుడే ఏప్రిల్ 6 ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ సర్పంచ్ కుమ్మరి శేఖర్, ఉపసర్పంచ్ అవేజ్ బేగ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పేదలు, అవసరార్థులకు అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి, నజీర్, వెంకట్ రెడ్డి, నవీన్, కుమ్మరి యాదగిరి, మొయిన్, ఇమ్రోజ్తో పాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.




## సిరిసిల్లలో ఈట్ రైట్ వాకథాన్

సిరిసిల్ల, ఏప్రిల్ 06, (వాయిస్ టుడేశ్రీ; ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక - 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఆరోగ్య అవగాహన పై ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష ఆధ్వర్యంలో ఈట్ రైట్ వాకథాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చెందిన వైద్య, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ కళాశాలల విద్యార్థులతో కలిసి 'ఈట్ రైట్ వాకథాన్' నిర్వహించారు. పోషకాహారం పై రూపొందించిన పోస్టర్లతో ర్యాలీ తీశారు.

## ప్రజావాణికి 253 దరఖాస్తులు

### స్వీకరించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 06, (వాయిస్ టుడే); జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అర్జీలు స్వీకరించారు. అర్జీలు పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 253 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 67, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి 64, హౌసింగ్ శాఖకు 46, జిల్లా పంచాయతీ అధికారికి 13, జిల్లా ఉపాధి కల్పనాధికారికి 9, జిల్లా విద్యాధికారికి 6, జిల్లా సంక్షేమ అధికారికి 5, నీటి పారుదల శాఖ, సెస్ సంస్థ, ఎస్డీసీ, జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారికి నాలుగు చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా వైద్యాధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు మూడు చొప్పున, జిల్లా అటవీశాఖ అధికారి, సబ్ రిజిస్ట్రార్ సిరిసిల్ల, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్లకు రెండు చొప్పున, చేనేత చేనేత శాఖ, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిజిల్లా పౌర సంబంధాల అధికారి, ఈ డీ ఎం, ఆర్ అండ్ బీ అధికారి, మిషన్ భగీరథ, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున దరఖాస్తులు రాగా, సంబంధిత శాఖల అధికారులకు అందించి, పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధా భాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.



## హుజూర్ నగర్ పట్టణంలో ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్, ఏప్రిల్,06 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు పిలుపుమేరకు హుజూర్ నగర్ పట్టణంలో బిజెపి కార్యాలయంలో సోమవారం పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ బిజెపి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించి నేటితో 46 సం. రాలు పూర్తిచేసుకుని విజయవంతంగా 47వ వసంతంలోకి అడుగుపెడుతున్నామని తెలిపారు. బిజెపి 1980 ఏప్రిల్ 6న ఆ రోజున ఉన్నటువంటి నాయకులు అటల్ బీహార్ వాజ్పేయి అధ్యక్షతన ఏకాత్మ మానవతావాదం సిద్ధాంతంగా, అంత్యోదయ స్ఫూర్తిగా, దేశమే ప్రథమము అనే లక్ష్యంతో ఈ పార్టీ స్థాపించబడిందని, ఇద్దరు ఎంపీలతో ప్రారంభమై నేడు దేశంలోని సుమారు 22 రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉందని అదేవిధంగా నేడు సుమారు 15 కోట్ల మంది సభ్యత్వంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని తెలిపారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి గత 12 సంవత్సరాల కాలంలో భారతదేశాన్ని విశ్వగురువుగా నిలపడమే లక్ష్యంగా పనిచేస్తుందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా ప్రయాస్ అనే అభివృద్ధి మంత్రంతో దేశంలోని ప్రతి పల్లె, ప్రతి గడప అభివృద్ధి చెందే విధంగా అందరి సహకారంతో పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతలపూడి ఉమామహేశ్వరరావు, బెల్లంకొండ నరేష్, సోమగాని ప్రదీప్, పట్టణ ప్రధాన కార్యదర్శి గుండా గోపి, పిల్లి నగేష్, కంటు నాగరాజు, చుక్క హరీష్, సతి బల్వంత్ సింగ్, పందిళ్ళపల్లి మురళి మరియు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో మండల టాపర్‌గా తిమ్మానగర్ విద్యార్థి భాను ప్రసాద్




ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బ్యూరో వాయిస్ టుడే ఏప్రిల్ 6 : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని ఆదిత్య ఐఐటి ఫౌండేషన్ అకాడమీ ఆధ్వర్యంలో పిట్లంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్‌లో తిమ్మానగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి టి. భాను ప్రసాద్ మండల టాపర్‌గా నిలిచారు. ఈ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనగా, 4వ--5వ తరగతి విభాగంలో 4వ తరగతి చదువుతున్న భాను ప్రసాద్ అత్యధిక మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఆయనకు రూ.1000 నగదు పురస్కారం, ప్రశంసాపత్రం, జ్ఞాపికను విద్యార్థి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుల సమక్షంలో ఆదిత్య ఐఐటి ఫౌండేషన్ అకాడమీ డైరెక్టర్ శివకుమార్ అందజేశారు. మారుమూల గ్రామమైన తిమ్మానగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి మండల స్థాయిలో టాపర్‌గా నిలవడం అభినందనీయమని డైరెక్టర్ శివకుమార్ భాను ప్రసాద్‌ను ప్రశంసించారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన తిమ్మానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి. నారాయణను శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు సి. నారాయణ మాట్లాడుతూ, టాలెంట్ టెస్ట్ ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తోందని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా ఐఐటి స్థాయి కోచింగ్ అందించేందుకు సంస్థ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య ఐఐటి ఫౌండేషన్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ శివకుమార్‌తో పాటు సిబ్బంది, జడ్.పి.హెచ్.ఎస్ సీనియర్ ఉపాధ్యాయులు రూప్‌సింగ్, ప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గౌరారంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఉమ్మడి నిజాంబాద్ జిల్లా బ్యూరో వాయిస్ టుడే ఏప్రిల్ 6 : కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని గౌరారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లోకినేని హనుమంతరావు ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ హనుమాన్లు, గ్రామ పంచాయతీ అధికారి విజయ్ కుమార్, మాజీ సర్పంచ్ అనసూయ శంకర్‌తో పాటు గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలకి ధాన్యాన్ని విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.



## రైతు పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలి

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్



హుజూర్ నగర్, ఏప్రిల్, 06 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని అమరవరం గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన ర్యాలీని నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్న ఒడ్లు కొంటున్నాం అని చెప్తున్న కొన్ని గ్రామాలలో ఐకెపి సెంటర్లు ఓపెన్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు రాష్ట్రవ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు కానీ గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు లేని చోట ఇష్టారాజ్యంగా దళారీలు చెప్పిన రేటుకి రైతులు ధాన్యం అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు రాష్ట్రంలో రైతు భరోసా మూడు విడతలు పెండింగ్లో ఉన్నదని ఎకరా రెండు ఎకరాలు ఉన్నవారికి ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తుందని విమర్శించారు మూడు విడతల రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని రైతు రుణమాఫీ అందరికీ వర్తించే విధంగా చూడాలని కోరారు అకాల వర్షాలు పడే సూచన ఉన్నందున ధాన్యం కొనుగోలు కేంద్రాలకు టార్పిలీన్లు అందుబాటులో ఉంచాలన్నారు ధాన్యానికి సరిపడా బస్తాలు అందుబాటులో ఉంచాలని రైతాంగానికి మంచినీరు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి ?12,000 ఇవ్వాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరినారు కేంద్ర ప్రభుత్వం తెస్తున్న విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో షేక్ .ఖాసిం మాదూరి .నరసింహ చారి తేనె. సీతారాములు కట్ట .చిన్న గోపాలరావు శాఖమూరి. కృష్ణమూర్తి పారేపల్లి .శ్రీనివాస్ కొండలు. సైదులు .వెంకన్న. లక్ష్మయ్య పాల్గొన్నారు.



## బూరుగడ్డ ఆలయంలో సుప్రభాత సేవ కార్యక్రమం

హుజూర్ నగర్, ఏప్రిల్, 06 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానం లో సోమవారం ఉదయం సుప్రభాత సేవ. బాల భోగం. తీర్థ ప్రసాద గోష్టి. 9 గంటల నుండి శ్రీ రుక్మిణి సత్యభామ గోదా సమేత వరాహ శ్రీ వేణుగోపాల స్వామి వారికి శ్రీ రాజ్యలక్ష్మి నరసింహ స్వామి వారికి ఆల్వారాదూలకు స్నాపనము. శతఘటాభిషేకం, ఆరగింపు రాత్రి 7 గంటలకు శృంగార డోలోత్సవము (పవళింపు సేవ) కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో:- యజ్ఞచార్యులు శ్రీమాన్ ముడుంబై పవన్ కుమారా చార్యులు, అనంత ఆచార్యులు. శ్రీరంగాచార్యులు. లక్ష్మీ నాదాచార్యులు. జనార్ధనా చార్యులు. మధుసూదనాచార్యులు. లక్ష్మీ నరసింహ చార్యులు. మోహనాచార్యులు. హరీష్ కుమారా చార్యులు. శ్రీనివాసాచార్యులు. ఆలయ కార్యా నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు ఆలయ చైర్మన్ యరగాని బిక్షం గౌడ్, **ధర్మకర్తలు:**-యరగానీ సతీష్. ప్రార్థన బోయిన గంగయ్య. గూడేపు నాగలింగం. పిట్టల గురవయ్య. అద్దంకి సంధ్య. కస్తల శంకర్, అద్దంకి నాగేశ్వరరావు. వై గోపాలం. వై పూర్ణ. వెంకన్న. అంజయ్య. వీరబాబు. సైదులు. వెంకటయ్య. శ్రీనివాసరావు. రవికుమార్. వై సుజాత. విజయలక్ష్మి. పుష్ప. ప్రమీల. నరసమ్మ. సక్కుబాయమ్మ. ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్ శ్రీనివాస్ రెడ్డి. వై రమేష్. వై ఉపేందర్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నిర్మాణాదారులు ఇసుక కోసం మన ఇసుక వాహనం ద్వారా ఆన్లైన్ లోనే దరఖాస్తు చేసుకోవాలి

### సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల, ఏప్రిల్ 06, (వాయిస్ టుడే); రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల కు అనుగుణంగా సెంటర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన మన ఇసుక వాహనం అప్లికేషన్, ఆన్లైన్ వెబ్ సైట్ లో నిర్మాణదారులు ద్వారా తమకు నచ్చిన ఇసుక రీచ్ నుంచి ఇసుక బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని, దరఖాస్తు చేసుకోవడం చాలా సులభమని పేర్కొన్నారు. నిర్ణీత పత్రాలు జత చేస్తే ఇసుక పొందవచ్చని స్పష్టం చేశారు.జిల్లా కమిటీ ఆమోదిం చిన ఇసుక రీచ్ ల నుంచే ఇసుక తరలించవచ్చని, ఇసుక తరలింపు లో నేరుగా కూపన్లు ఇచ్చే విధానం రద్దు అయిందని వెల్లడించారు. ఆన్లైన్ ద్వారా పొందే విధానం అమలు చేస్తున్నామని, ఇసుక కేటాయింపు తరలింపు పూర్తి పారదర్శకంగా ఉంటుందని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రజలు నేరుగా ఆన్‌లైన్ ద్వారా ఇసుకను బుక్ చేసుకునే సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో కల్పించిందని, దీనివల్ల అక్రమ రవాణా నివారించబడు తుందని పేర్కొన్నారు. మన ఇసుక వాహనం విషయమై సమాచారం, వివరాలు తెలుసుకునేందుకు టోల్ ఫ్రీ నంబర్ 040 23120421/ 8333923732 ఫోన్ నంబర్లు అందుబాటులో ఉన్నాయని, మెయిల్ ఐడీ helpdesk tsmiv@cgg.gov.in సేవలు ఉన్నాయని తెలిపారు. ఇసుక బుక్ చేసుకునేటప్పుడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి అధికారి జారీ చేసిన ధ్రువపత్రం, ఇతర ఇంటి నిర్మాణానికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, అధికారి జారీ చేసిన ఇంటి నిర్మాణ అనుమతి పత్రం, ప్రభుత్వ పనులకు సంబంధిత కార్య నిర్వహణ ఇంజనీర్ జారీ చేసిన అనుమతి పత్రం (అప్లోడ్ చేసే డాక్యుమెంట్స్ 200 కేబీ లోపల ఉండాలని పీడీఎఫ్, జేపీజీ విధానంలో ఉండాలి) తెలిపారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**